# కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను కేంద్రం ఉపసంహరించుకోవాలి

**తాండూరులో జైల్‌భరో నిరసన..**
**జాతీయ రహదారిపై రాస్తారోకో**

**అగ్నిధార న్యూస్,(తాండూరు):**

కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను ఉపసంహరించుకోవాలని సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం దేశవ్యాప్తంగా నిర్వహించిన జైల్‌భరో నిరసనల్లో భాగంగా తాండూరు తహసీల్దార్ కార్యాలయం నుంచి ఐబీ చౌరస్తా వరకు కార్మికులు, వ్యవసాయ కార్మికులు ర్యాలీ నిర్వహించి జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ మంచిర్యాల జిల్లా సహాయ కార్యదర్శి దాగం రాజారాం, వ్యవసాయ కార్మిక సంఘం తాండూరు మండల అధ్యక్షుడు వేల్పుల శంకర్ మాట్లాడుతూ.. కార్మికులు అనేక పోరాటాలు,



త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందని ఆరోపించారు. కార్మికులకు నష్టం కలిగించే ఈ కోడ్‌లను రద్దు చేసి పాత 44 చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పించి పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని కోరారు. కొత్తగా తీసుకొచ్చిన చట్టంతో ఉపాధి కూలీలకు అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. ఆదివాసీ, గిరిజనులతో పాటు ఇతర పేదలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని, పేదలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో లీలారాణి, సత్యవతి, కే. విజయలక్ష్మి, ఎం. విజయలక్ష్మి, శారద, లక్ష్మి, మగ్దూం, జైనేని రాజయ్య, బొల్లం రాజేశం, రెడ్డి మల్లక్క, వరలక్ష్మి, జైనేని లక్ష్మి తదితర నాయకులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో వేధింపులకు అడ్డుకట్ట వేయాలి

**టీఈపీఏ వ్యవస్థాపకుడు దార మధు**

**అగ్నిధార న్యూస్ (మంథని):**



గురుకుల విద్యాసంస్థల్లో కొంతమంది ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులతో దురుసుగా ప్రవర్తిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్న ఘటనలు ఆందోళనకరమని టీఈపీఏ వ్యవస్థాపకుడు దార మధు అన్నారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఫిర్యాదులపై నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని, ఆరోపణలు రుజువైతే బాధ్యులైన ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులపై సస్పెన్షన్ సహా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. గురుకులాలు భయాందోళనలకు కాకుండా విద్యార్థుల అభివృద్ధికి కేంద్రాలుగా ఉండాలని, తల్లిదండ్రుల సమస్యలను గౌరవంగా పరిష్కరించే వాతావరణం కల్పించాలని దార మధు సూచించారు.

## పెండింగ్ డిపెండెంట్లకు నియామక పత్రాలు ఇప్పించాలి



**ఏఐటీయూసీ నాయకులకు వినతిపత్రం అందజేసిన నూతన డిపెండెంట్లు**

**అగ్నిధార న్యూస్,( రామగుండం):**

సింగరేణిలో పెండింగ్‌లో ఉన్న నూతన డిపెండెంట్లకు వెంటనే నియామక పత్రాలు ఇప్పించాలని కోరుతూ గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులకు నూతన డిపెండెంట్లు వినతిపత్రం అందజేశారు. సోమవారం సాయంత్రం గోదావరిఖనిలోని భాస్కర్‌రావు భవన్‌లో ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ను కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆర్జీ-1 బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను మాట్లాడుతూ.. ఏప్రిల్ 2026 నుంచి మెడికల్ ఫిట్ అయిన దాదాపు 200 మంది డిపెండెంట్లు నియామక పత్రాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. యాజమాన్యం నియామక పత్రాలు ఇవ్వకపోవడంతో వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. డిపెండెంట్ల సమస్యను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి, నియామక పత్రాలు ఇప్పించేందుకు కృషి చేస్తామని ఏఐటీయూసీ నాయకులు హామీ ఇచ్చినట్లు రంగు శ్రీను తెలిపారు.

## ఏబిఏపి పెద్దపల్లి జిల్లా కమిటీ ఎన్నిక అధ్యక్షులుగా అందే సదానందం



**కార్యదర్శిగా శేషు కుమార్**

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని10 ఆగష్టు :**

ఎన్ టి పి సి, శ్రీమయి కన్వేన్షన్ హాల్ లో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ (ఏ బి ఏ పి ) తెలంగాణ రాష్ట్ర వాలంటీర్ కమాండంట్ జనగామ తిరుపతి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి సమావేశం మరియు పెద్దపల్లి జిల్లా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పుల్లంరాజు, కార్యదర్శి దూశెట్టి భాస్కర్, కోశాధికారి పోతరాజుల రమేష్, జాతీయ సభ్యులు పోతుగంటి గంగాధర్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ముందుగా బ్రహ్మశ్రీ రాంపల్లి వామన శర్మ ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన మరియు అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం అధ్యక్షులు పుల్లంరాజు మరియు భద్రయ్య గురుస్వామి, స్థానిక కార్పొరేటర్లు బెంద్రం రాజిరెడ్డి సునీత, కొలాని కవితరెడ్డి మాట్లాడుతు ఏబిఏపి విధి విదానాలు భవిష్యత్తు కార్యాచరణ మరియు అయ్యప్ప తత్వం, దీక్ష నియమాలు విశిష్టత గురించి,సంస్కృతి పరిరక్షణ, సనాతన ధర్మాన్ని, ఆచార వ్యవహారాలను కాపాడుట లాంటి అంశాలు చర్చించి కీలక తీర్మానాలు చేసారు. అనంతరం ఎన్నికల అధికారులు టి వి పుల్లం రాజు, పోతుగంటి గంగాధర్ పర్యవేక్షణలో ఏ బి ఏ పి పెద్దపల్లి జిల్లా నూతన కమిటీ ఎన్నుకున్నారు . అధ్యక్షులుగా అందె సధానందం , ఉపాధ్యక్షులుగా అమ్మరాజు, ముత్యాల సతీష్, కార్యదర్శిగా వేదాంతం శేషు కుమార్ , సంయుక్త కార్యదర్శిగా బొల్గం రవీందర్ గౌడ్, మారీడు మురళి కృష్ణ, కోశాధికారి పల్లెర్ల జగన్, జిల్లా కమాండంట్ గా కనకమేడ ప్రణీత్, పి ఆర్ ఓ గా ఆర్ ఎస్ మూర్తి, మరియు ఎనిమిది మంది సభ్యులను ఎన్నుకున్నారు ఇంకా ఈ కార్యక్రమంలో ఏ బి ఏ పి ప్రతినిధులు అంజయ్య, రాజు,సంపత్ రావు,సంతోష్, రజనికాంత్,శ్యామ్ సుందర్, అర్చకులు రాజానరేంద్ర శర్మ, రామాచార్యులు, శ్రావణ్,లక్ష్మి నారాయణ గురుస్వామి, రమణయ్య, శ్రీనివాస్,బాలయ్య, శ్రీనివాస్,చారి గురుస్వామి, శ్రీనివాస్, రామటెంకి, సంతోష్, బిక్షపతి, రాజేష్, రాజి రెడ్డి,రాజేందర్, లింగం, తిరుపతి యాదవ్ తో పాటు జిల్లా నలుమూలల నుండి భక్తులు పాల్గొన్నారు.

## బోనాల సందర్భంగా మొక్కలు నాటిన 8వ కాలనీ యాదవ సంఘం



**పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత**
**ఆవుల రాజేష్ యాదవ్ వర్కింగ్ ప్రెసిడెంట్**

**అగ్నిధారన్యూస్ 8 ఇంక్లైన్ కాలనీ ఆగస్ట్10**

బోనాల సందర్భంగా 8వ కాలనీ యాదవ సంఘం ఆధ్వర్యంలో మొక్కలు నాటిన యాదవ సంఘం నాయకులు పర్యావరణాన్ని పరిరక్షించడంలో ఒక చెట్టు ఒకరికి బాధ్యత అనే నిదానం తో మొక్కలు నాటడం జరిగింది కార్యక్రమంలో రామగుండం నగర యాదవ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల రాజేష్ యాదవ్ , యాదవ సంఘం ఫడక్ కమిటీ సభ్యులు రేష కేశవులు యాదవ్, దొరగాండ్ల సాంబమూర్తి యాదవ్, కట్ల సత్యం యాదవ్, బక్కతట్ల చంద్రశేఖర్ యాదవ్, మారం మల్లేష్ యాదవ్, కొమ్మ కుమార్ యాదవ్, గొడుగు రమేష్ యాదవ్, షీలారపు రమేష్ యాదవ్, కోట వెంకటేష్ యాదవ్ శిలుముల వెంకటేష్ యాదవ్, పాశం ఓదల్ యాదవ్, దాసరి సతీష్ యాదవ్ ఇతరులు పాల్గొన్నారు.

## బాబానగర్ సీ బ్లాక్‌లో పీడీఎస్ బియ్యంపై భారీ దాడి..
## 1,500 కిలోల బియ్యం స్వాధీనం

**హైదరాబాద్** బాబానగర్ సీ బ్లాక్‌లో పీడీఎస్ బియ్యం అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌కు వ్యతిరేకంగా టాస్క్‌ఫోర్స్, సీసీఎస్ అధికారులు సంయుక్తంగా కీలక చర్యలు చేపట్టారు.వివరాల ప్రకారం.. బాబానగర్ సీ బ్లాక్‌లోని ఓ ఇంటిని పీడీఎస్ బియ్యం అక్రమ గోదాముగా ఉపయోగిస్తున్నారన్న సమాచారంతో టాస్క్‌ఫోర్స్, సీసీఎస్ బృందాలు ఆకస్మికంగా దాడి నిర్వహించాయి.ప్రాథమిక సమాచారం మేరకు.. పేద ప్రజల నుంచి అక్రమంగా రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి, ఆ ఇంట్లో పెద్ద మొత్తంలో నిల్వ చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు.దాడి సమయంలో టాస్క్‌ఫోర్స్ బృందం ఇంటి నుంచి భారీగా పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుంది.

## వృద్ధురాలి మెడలో నుంచి పుస్తెలతాడు చోరీ



**అగ్నిధార న్యూస్ ముత్తారం/మంథని :**

పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని లక్కారం గ్రామంలో వృద్ధురాలి మెడలో నుంచి గుర్తుతెలియని వ్యక్తులు పుస్తెలతాడు చోరీ చేసిన ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బర్ల లక్ష్మి (80) బయట పడుకోగా బర్ల మొగిలి తన భార్యతో కలిసి ఇంట్లో నిద్రిస్తుండగా అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి బయట తలుపులకు బెడం వేసి నిద్రిస్తున్న లక్ష్మీ మెడలో నుంచి సుమారు రెండు తులాల పుస్తెలతాడును గుర్తుతెలియని వ్యక్తులు అపహరించి అక్కడి నుంచి పరారైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఘటనపై కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు ఘటనపై వివరాలు సేకరించి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

## 8ఇంక్లైన్ కాలనీ లో "హర్ ఘర్ తిరంగా యాత్ర.



**అగ్నిధారన్యూస్ 8ఇంక్లైన్ కాలనీ ఆగస్ట్ :10**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించబడుతున్న "హర్ ఘర్ తిరంగా " -తిరంగా యాత్ర లో భాగంగా 8వ కాలనీ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక బిల్డింగ్ డిపార్ట్మెంట్ స్వతంత్ర చౌక్ వద్ద బీజేపీ 8వ కాలనీ మండల అధ్యక్షుడు ఆకుల శశికుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మూకిరి రాజు,ఆకుల కుమార్ గౌడ్,మహిళా నాయకురాలు జనగామ సుజాశ్రీ, నాగ శ్రీనివాస్,తిరంగా యాత్ర మండల కన్వీనర్ ఐలవేని అనిల్ కుమార్,లింగం నాయక్,జంజర్ల శ్రీనివాస్,మైనార్టీ నాయకులు ఎం.ఎ పాషా,చొప్పరి స్వామి,సూర్య ప్రకాష్,గంధం శంకర్, మంద సాయి ప్రణీత్,అఖిల్ గౌడ్,రవీందర్,జితేంద్ర, అభిరామ్,శివ సాయి, రంజిత్,విక్కీ,గణేష్,అనిరుధ్ లు పాల్గొన్నారు.

## హుస్సేన్ సాగర్‌లో టేకాఫ్..
### ప్రకాశం బ్యారేజీలో ల్యాండింగ్.. రెండు రాష్ట్రాల సీ ప్లేన్ సర్వీసులు

**హైదరాబాద్** బీ తెలుగు రాష్ట్రాల మధ్య సరికొత్త పర్యాటక శకానికి శ్రీకారం చుట్టే సీ-ప్లేన్ ప్రాజెక్టు ఊహల నుంచి ఆచరణ వైపు వేగంగా అడుగులు వేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ, కేంద్రం సానుకూలతతో ఈ ప్రతిష్ఠాత్మక పథకం పట్టాలెక్కుతోంది. ఈ క్రమంలోనే, హైదరాబాద్ హుస్సేన్‌సాగర్‌లో 'వాటర్ ఏరోడ్రోమ్' ఏర్పాటు సాధ్యాసాధ్యాలపై ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) అధికారులు ఇప్పటికే క్షేత్రస్థాయి పరిశీలన పూర్తిచేశారు. హుస్సేన్‌సాగర్ నుంచి విజయవాడ ప్రకాశం బ్యారేజీ వరకు విమానంలో ప్రయాణించే అద్భుత అనుభూతిని ప్రజలకు అందించడమే లక్ష్యంగా కసరత్తు ముమ్మరమైంది.ఇటీవల ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడితో సమావేశమై ఈ ప్రతిపాదనను చర్చించారు. హుస్సేన్‌సాగర్ నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు సీ-ప్లేన్ సేవలు ప్రారంభిస్తే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య ఒక ప్రత్యేక టూరిజం సర్క్యూట్ ఏర్పడుతుందని ఇరువురు నేతలు అభిప్రాయపడ్డారు. ఈ చర్చల అనంతరం ప్రాజెక్టులో వేగం పుంజుకుంది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆలోచనలకు అనుగుణంగా, ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) ఉన్నతాధికారుల బృందం నాలుగు రోజుల క్రితం హైదరాబాద్‌లోని హుస్సేన్‌సాగర్‌లో క్షేత్రస్థాయి పరిశీలన జరిపింది. సీ-ప్లేన్‌లు సురక్షితంగా టేకాఫ్, ల్యాండింగ్ అవ్వడానికి అవసరమైన వాటర్ ఏరోడ్రోమ్ పాయింట్లు, నీటి లోతు, ప్రయాణికుల రాకపోకలకు అనువైన ప్రాంతాలపై ప్రాథమిక అంచనాకు వచ్చారు. త్వరలోనే ఈ బృందం విజయవాడ ప్రకాశం బ్యారేజీ వద్ద కూడా ఇదే తరహా సర్వే నిర్వహించనుంది.సీ-ప్లేన్‌ల కోసం ప్రత్యేకంగా రన్‌వే అవసరం లేదు. నీటిపైనే దిగి, అక్కడి నుంచే గాల్లోకి ఎగురుతాయి. వీటి కోసం 'వాటర్ ఏరోడ్రోమ్'లను నిర్మిస్తారు. ప్రాథమిక అంచనాల ప్రకారం ఒక్కో సీ-ప్లేన్‌లో 9 నుంచి 12 మంది ప్రయాణించవచ్చు.

## దేశభక్తిని చాటుతూ 'హర్ ఘర్ తిరంగా'



**ఇంటిపై జాతీయ జెండాను ఆవిష్కరించిన నల్ల మనోహర్‌రెడ్డి**

**అగ్నిధార న్యూస్,( హైదరాబాద్):**

దేశవ్యాప్తంగా బీజేపీ నిర్వహిస్తున్న 'హర్ ఘర్ తిరంగా--తిరంగా యాత్ర' కార్యక్రమంలో భాగంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నల్ల మనోహర్‌రెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశభక్తిని చాటుతూ జాతీయ జెండాకు గౌరవం తెలిపారు. 'జాతీయ జెండా మన గౌరవం.. మన దేశం మన గర్వం' అనే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ దేశభక్తి భావాన్ని పెంపొందించుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ ఆదివారాహ స్వామి జయంతి ఉత్సవాలకు ఆహ్వానం

**అగ్నిధార న్యూస్ కమన్పూర్**



పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని స్వయంభు ప్రసిద్ధ శ్రీ ఆదివారా స్వామి దేవస్థానంలో ఈ ఏడాది శ్రావణ మాసంలో జరుగనున్న స్వామివారి జయంతి ఉత్సవాల తేదీలను ఆలయ కమిటీ ప్రకటించింది. శ్రావణ మాసంలో 24వ తేదీ నుండి 26వ తేదీ వరకు మూడు రోజుల పాటు వివిధ పూజలు, హోమాలు, అన్నదాన కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాల ఆహ్వాన పత్రికను రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబుకి మొదటి ఆహ్వానంగా అందజేయడం జరిగింది. కాటారం మండలం ధన్వాడ గ్రామంలోని వారి స్వగృహంలో ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ , ఈఓ కాంత రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు వరప్రసాద్ చార్యులు, ధర్మకర్తలు మంత్రిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. మంత్రిని శాలువాతో సన్మానించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

